ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం | 3 మార్చి 2026 | ■ 15 పేజీలు



మాజీ ఎమ్మెల్యే

## బాల్క సుమన్‌కు బెయిల్

- శరతులతో కూడా బెయిల్ మంజూరు..
- మరో కేసులో 5న విచారణ..
- ఆ తర్వాతనే జైలు నుంచి బయటకు..!

## ఘనంగా కామ దహనం

2లో



'శిశిరను సాగనంపుతూ.. వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది.. కాగా సోమవారం ఉమ్మడి జిల్లాలోని ఆయా గ్రామాల్లో కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్కర పేర్లను సేకరించారు.. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారలకు అలంకరించారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్లారు. సంప్రదాయబద్ధంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేశారు.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో సోమవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాహుల్ గాంధీ తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు సూచించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, దేశ రాజకీయాలపై రెండు గంటల ప్రసంగం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మీడియాకు అనుభవాలు పంచుకున్నారు. జాతీయ నాయకులతో కలయిక, క్షేత్ర పర్యటనలు, అగ్రశ్రేణి సూచనలు మరువలేని అనుభూతి ఇచ్చాయని తెలిపారు. పార్టీ నిర్మాణం, చరిత్ర, కుల రాజకీయాలు, తెలంగాణ సమస్యలు, పథకాల అమలు, మహిళా సాధికారత, సెక్యులరిజం, కార్మిక హక్కులు, భూమి హక్కులు, ఆర్థిక వ్యవస్థపై విశ్లేషణాత్మక శిక్షణ లభించిందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వాహకులు సచిన్ రావు, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.



# డీసీసీ అధ్యక్షులకు
# మార్షల్ ఆర్ట్స్ క్లాస్




- కాంగ్రెస్ ఐడియాలజీని డీసీసీ అధ్యక్షులకు బోధించిన రాహుల్
- సంఘటన్ సృజన్ అభియాన్‌లో డీసీసీ అధ్యక్షులకు రాహుల్ గాంధీ దిశా నిర్దేశం
- ముగిసిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం
- పది రోజులపాటు వికారాబాద్ అనంతగిరి హిల్స్‌లో శిక్షణ తరగతులు
- చివరి రోజు డిసిసి అధ్యక్షుల కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ ఆత్మీయ సమ్మేళనం
- పది రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న బొజ్జు పటేల్
- జాతీయ స్థాయి నాయకులతో మరువలేని అనుభూతి
- నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

14



8

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా

# 'హెల్త్ మిషన్ 100'

- వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక సిద్ధం ■ మార్చి 2 నుంచి జూన్9 వరకు
- మమహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్ ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "హెల్త్ మిషన్ -100" ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో 'హెల్త్ మిషన్ -100' ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశ, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

లక్ష్మీనారాయణుడిని

## తాకిన సూర్యకిరణాలు

జైనథ్ మండలంలోని లక్ష్మీనారాయణస్వామిని సోమవారం సూర్యకిరణాలు తాకాయి. సూర్యోదయం సమయంలో కిరణాలు స్వామివారి పాదాలను తాకాయి. ఏడాదికి ఇలా రెండుమార్లు మాత్రమే సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకి మూలవిరాట్‌పై పడతాయని పురోహితులు తెలిపారు.





13

## జర జాగ్రత్తగా.. రంగ్ బర్సే

- మోదుగపూల.. వసంతహేళ..!
- నేడు హోలీ ■ వసంతంలో తొలి పండుగ
- రెండు రోజులపాటు వేడుకలు
- వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా
- ఉమ్మడి జిల్లాలో కొనుగోళ్ల సందడి..
- సహజ రంగులే మేలు.. రసాయనాలు హానీ
- ఉమ్మడి జిల్లాలో ముగిసిన కామదహనం

నోరూరించే స్వీట్స్, మ్యూజిక్ కోలాహలంతో చిందులు.. మరీముఖ్యంగా రంగుల్లో మునిగితేలే 'హోలీ' పండుగ వచ్చేసింది. కులమతాలకతీతంగా జరిగే ఈ వేడుక 'అంతా ఒక్కటే' అనే భావనని పెంపొందిస్తుంది. రంగులతో ఆడుకోవడం, రంగు నీళ్లలో తడిసి ముద్దయిపోవడం అందరికీ సరదాగానే ఉంటుంది. అదే టైంలో ఆడేముందు ఒక్కనిమిషం కేర్ తీసుకుంటే ఆనందంగానే కాదు.. ఆరోగ్యంగా కూడా రంగుల పండుగను ఆస్వాదించొచ్చు.

# హోలీ వేళ పల్లెల్లో మట్టి కుస్తీల మహోత్సవం



**బజార్‌హత్నూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని బజార్ హత్నూర్ గ్రామంలో అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయ మట్టి కుస్తీ పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గ్రామీణ క్రీడ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపుతోంది. హోలీ వేళ జరిగే ఈ కుస్తీ పోటీలు గ్రామానికి ప్రధాన ఆకర్షణగా మారనున్నాయి. చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో కుస్తీ అభిమానులు తరలివచ్చి మల్లయోధులను ఉత్సాహపరుస్తున్నారు. ఆధునిక క్రీడలు విస్తరిస్తున్నా, గ్రామీణ ప్రాంతాల్లో కుస్తీకి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదని గ్రామస్తులు చెబుతున్నారు. హోలీ సందర్భంగా మంగళవారం ఈ కుస్తీ పోటీలు బజార్ హత్నూర్ మండలకేంద్రంలో నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పోటీలకు స్థానిక మల్లయోధులతో పాటు నాందేడ్, హిమాయత్‌నగర్ (నాందేడ్), నాసిక్, నాగ్‌పూర్, హర్యానా, తెలంగాణ వంటి ప్రాంతాల నుంచి పేరుగాంచిన మల్లయోధులు బరిలోకి దిగనున్నారు.

**కొబ్బరికాయతో ఆరంభం... మట్టి కుస్తీకే పెద్దపీట**
సంప్రదాయ పద్ధతిలో ముందుగా కొబ్బరికాయ పగలగొట్టి పోటీలకు శ్రీకారం చుడతారు. చిన్నారుల కుస్తీలతో ప్రారంభమై, అనుభవజ్ఞులైన మల్లయోధుల పోటీల వరకు కొనసాగుతాయి. రూ.100 నుంచి రూ.20 వేల వరకు బహుమతులతో ఈ పోటీలు నిర్వహిస్తారు. మట్టి కుస్తీకే అధిక ప్రాధాన్యం ఇస్తూ, న్యాయనిర్ణేతలుగా గ్రామ పెద్దలే వ్యవహరిస్తారు. ఒకసారి ఓడిన మల్లయోధుడికి మళ్లీ అవకాశం ఉండదు. నిర్వాహకుల ప్రత్యేక అనుమతితోనే మరోసారి బరిలోకి దిగే వీలుంటుంది. సమాన బలం ఉన్న ప్రత్యర్థితోనే పోటీ పడేలా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ సంప్రదాయ కుస్తీ పోటీలను వీక్షించేందుకు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చి, పల్లె క్రీడా వైభవాన్ని ఉత్సాహంగా ఆస్వాదించనున్నారు.



## బాల్క సుమన్‌కు
# బెయిల్ మంజూరు

**మంచిర్యాల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు అయింది. క్యాతన్‌పల్లి ఘటనలో అరెస్టయి జైలులో ఉన్న ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల జిల్లా కోర్టులో ఈరోజు వాదనలు జరిగాయి. సుదీర్ఘ వాదనల అనంతరం కోర్టు బెయిల్ ఇచ్చింది. వివరాల్లోకి వెళితే.. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఎక్స్ అఫీషియో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వస్తున్న మంత్రి వివేక్, ఎంపీ వంశీ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నాయకులతో పాటు బాల్క సుమన్ దాడికి పాల్పడ్డారు. అనంతరం మంచిర్యాల కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి 14రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించారు. అనంతరం సుమన్‌ను ఆదిలాబాద్ జైలుకు తరలించారు. బాల్క సుమన్‌కు మంచిర్యాల జిల్లా కోర్టు న్యాయమూర్తి సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.25 వేల విలువ గల ఎగ్జిక్యూటివ్ బాండ్ సమర్పించడంతో పాటు, ఒక్కొక్కరికి ఇద్దరు షూరిటీలు సమర్పించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న ఏ1, ఏ2, ఏ4, ఏ8 లు ప్రతి ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల మధ్య హాజరై సంతకం చేయాలని న్యాయమూర్తి షరతు విధించారు. ఈ నిబంధనలు మూడు నెలల ఛార్జ్ షీట్ దాఖలు చేసే వరకు అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.

**సుమన్ బెయిల్ రద్దు చేయండి...**
ఇదిలా ఉండగా చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై నమోదైన ఉన్న కేసులో బెయిల్ రద్దు చేయాలంటూ ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# కలెక్టరేట్‌లో శ్రీపాదరావు జయంతి

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి విషయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని



కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత ప్రచారం

**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని, సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో "బాల్య వివాహ రహిత భారత్" కార్యక్రమంలో భాగంగా ఈ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రచార రథం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శరత్ కుమార్, రాజు, బాలల పరిరక్షణ అధికారి మురళి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వహీద్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, మిషన్ శక్తి సిబ్బంది, విజన్ సంస్థ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌పై గ్రామస్తుల ఫిర్యాదు



**ముథోల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
సర్పంచ్ అనుమతులేని పనులు చేస్తున్నాడంటూ ఆరోపిస్తూ,సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో ముథోల్ మండలంలోని పలువురు ఎడ్బిడ్ గ్రామస్తులు తమ సర్పంచ్ పై ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలోని వేప చెట్టును ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండా తొలగించాడని, అలాగే ప్రహారీగోడ, టాయిలెట్లను సైతం అధికారుల అనుమతి లేకుండా కూల్చరని, గ్రామ పంచాయతీ ఆవరణలో గల బందెల దొడ్డి కి చెందిన స్థలాన్ని గ్రామ సభ ద్వారా గ్రామ పంచాయతీ సభ్యులందరి తీర్మానం లేకుండానే ఆ స్థలంలో ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# కలెక్టరేట్‌లో శ్రీపాదరావు జయంతి

**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి విషయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిటిడివో అంబాజీ, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**కుభీర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుబీర్ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులకు మొదటి విడత కింద శిక్షణ తరగతులను మండల ఎంపీవో భీమేష్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు మండలంలో 42 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉపసర్పంచులు వార్డ్ సభ్యులకు 3 విడతల కింద శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి విడత ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ భీమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి సంబంధించిన పలు అంశాలను వివరించడం జరిగింది. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, శానిటేషన్, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీ ఓ శిక్షణ అధికారులు వార్డు సభ్యులు తదితరులున్నారు.



# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడినవి. జిల్లా ఎస్పీ మరియు అధికారులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీపాదరావు గారు తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ ప్రజానాయకుడని, శాసనసభ్యుడిగా మరియు శాసనసభాధ్యక్షుడిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసి, పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్యా విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. నిష్పక్షపాత ధోరణి, పారదర్శక పరిపాలన, ప్రజలతో సాన్నిహిత్యం ఆయన ప్రత్యేకతలని, ప్రజాసేవే లక్ష్యంగా ఆయన జీవితం కొనసాగిందని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరిండెంట్లు సులోచన, సంజీవ్, ఇన్స్పెక్టర్ జే గుణమంతరావు, పోలీస్ కార్యాలయం సిబ్బంది, డిసిఆర్బి, ఐటి కోర్, ఎస్ఐబి స్పెషల్ బ్రాంచ్, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు, పోలీసు సమర్పించి నివాళులర్పించారు.

# బాధితులకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ



**బాధితులకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ**
**జిల్లా పోలీసు కార్యాలయంలో 28 ఫిర్యాదుల స్వీకరణ.**
**తక్షణమే స్పందించి పరిష్కారానికి ఆదేశాలు**
**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ**
**అసాంఘిక కార్యకలాపాలపై 8712659973 వాట్సప్ ద్వారా తెలియజేయాలి**

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
బాధితులకు జిల్లా పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు, వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, త్వరితగతిన సిబ్బంది కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 28 ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేశారు. వచ్చిన ఫిర్యాదులలో భూ సమస్యలు, కుటుంబ సమస్యలు, కేసుల పురోగతులపై తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి నేరుగా తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలపై, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా జిల్లా ఎస్పీ నిర్వహించబడుతున్న వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్కు సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ర



## బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలి

**ఇంద్రవెల్లి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదవాలని హైమన్ డార్ఫ్ బెట్టి ఏలిజీబెత్ స్మారక గ్రంథాలయం వ్యవస్థాపకులు దుర్వ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను ఏంఈవో మణికుమార్, ఉప సర్పంచ్ రాహుల్ బోస్లే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టాన్ని నమ్ముకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. పట్టుదల కృషి ఉంటే అనుకున్నది సాధించగలమన్నారు. ప్రణాళిక ప్రకారం చదువుకొని పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మనుకుమార్, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం రవీందర్, రంగుల రాజు సాయి గౌడ్ రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో హుండీ చోరీ



**వాంకిడి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలంలోని శివకేశవ ఆలయంలో జరిగిన చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిబ్రవరి 20న ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో మొత్తం ఐదు హుండీలు ఉండగా, అందులో మూడు హుండీల తాళాలను పగులకొట్టి డబ్బును దోచుకెళ్లినట్లు ఆలయ పూజారి మనోజ్ పాండే తెలిపారు. ఈ ఘటనపై ఆలయ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే స్థానికులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. ఘటనపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ముందస్తు హోలీ సంబరాలు

**జన్నారం, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు జరుపుకున్నారు ఇందులో చిన్నారులు హోలీ పండగ ఎందుకు జరుపుకుంటారు అనేఅంశం పైన నాట్య ప్రదర్శన అందరిని అలరించింది హోలీ వేడుకలోవాడే రంగులను ప్రకృతి నుంచి వచ్చే రంగులోనే వాడుతూ కెమికల్ రంగులను దూరం చేయాలని పిల్లలకు పాఠశాల కరెస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం





**జన్నారం, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా చిలువేరు నర్సయ్య, అధ్యక్షులుగా గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జాడి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా ఎంబడి మల్లేశం, అమరగొండ సతీష్,మేడ మురళీధర్, కోశాధికారిగా శీల చంద్రశేఖర్,ప్రచార కార్యదర్శిగా గోనే సత్యం సంయుక్త కార్యదర్శులుగా నిమిషకవి రాజేందర్, కొండపల్లి ప్రశాంత్, మదిరే సతీష్,ముఖ్య సలహాదారులుగా పూదరి సత్యనారాయణ, మందపల్లి కాంతయ్య, కందుల రమేష్,గడ్డం భానుకిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యక్రమంలో నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికఅనేది ఒక వేదిక అని పత్రిక ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పాత్రి కేయల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని అన్నారు మండలంలోని వివిధ పత్రిక విలేకరులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేసిన శ్రీశ్రీశ్రీ రామానుజ జీయర్ స్వామి



**కాగజ్‌నగర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. త్వరలో పట్టణంలో నిర్వహించనున్న మహాలక్ష్మి యాగం విజయవంతంగా నిర్వహించాలనే సంకల్పంతో శ్రీశ్రీ శ్రీ రామానుజ జీయర్ స్వామి (మిర్యాలగూడ) ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో స్వామి వారు భక్తులతో కలిసి పాదయాత్రగా సాగుతూ యాగ మహిమను వివరిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కార్యక్రమానికి హాజరై స్వామిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మహాలక్ష్మి యాగం సమాజ శ్రేయస్సుకు, ప్రజల ఆయురారోగ్యాలకు, సౌభాగ్య సమృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. స్వామి ఎమ్మెల్యేకు మంగళాశాసనాలు అందజేసి ఆశీర్వదించారు. భిక్షాటన కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు స్వచ్ఛందంగా భిక్షా దానాలు సమర్పించి యాగానికి తమవంతు సహకారం అందించారు. మహాలక్ష్మి యాగం తేదీలు, కార్యక్రమ వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ యాగం ఎంతో ఉపయుక్తమవుతుందని భక్తులు అభిప్రాయపడ్డారు.



## గిరిజన గ్రామాల్లో ఘనంగా కామదహనం

**ఇంద్రవెల్లి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఆదివాసీ గిరిజన గ్రామాల్లో హోలీ పండుగ సందర్భంగా సంప్రదాయ ప్రకారం కామదహనం నిర్వహించారు. సోమవారం మండలంలోని సమక, ఇంద్రవెల్లి, కెస్లాపూర్, హీరాపూర్, వడగాం, పోల్లుగూడ, వాల్గోండా, గట్టేపల్లి, దోడంద, ముత్నూర్, తుమ్మగూడ గ్రామాల్లో కామదహనం చేసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీ గిరిజన గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయ ఆచారం ప్రకారం ప్రతి ఒక్కరూ కుడకలు, చక్కెర బిల్లలా హారాలను తీసుకొని గ్రామపటేల్ ఇంటికీ చేరుకున్నారు. గ్రామపటేల్ ఇంటిముందర కొంతమంది ఆదివాసీ గిరిజన పెద్దలు కూర్చొని కుడకలు, చక్కెర బిల్లలా హారాలను సేకరించారు. అనంతరం సేకరించిన కుడకలతోపాటు చక్కెర హారాలతో లెక్కల ప్రకారం గ్రామంలోని కుటుంబాల వివరాలు నమోదు చేశారు. మరికొందరు కలసి కామదేవతను వెదురు కర్రలతో మహతరి, మహాతారను తయారు చేశారు. సాయంత్రం గ్రామ పొలిమేరలో దహనం చేసి, వాయిద్యాలు వాయిస్తూ గిరిజన సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమక గ్రామపటేల్ పెందూర్ భగవంతప్ప పటేల్, కోరెంగా యశ్వంత్‌రావ్, భీంరావ్, పోలుగూడ గ్రామస్తులు పోల్లుపటేల్, ఆత్రం శంకర్, జుగ్నాక్ కాశీరాం, జుగ్నాక్ భారత్, మర్సుకోల నాందేవ్, సాహెబ్రావ్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తుల

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- ప్రతీ అర్జీని సంబంధిత అధికారులు పరిష్కరించాలి
- అర్జీ దారులపట్ల మర్యాదగా వ్యవహరించాలి
- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య
- కలెక్టరేట్‌లో శ్రీపాదరావుకు ఘన నివాళజ





**మంచిర్యాల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



**మంచిర్యాల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 14 సంవత్సరములు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము 3 నెలల పాటు కొనసాగుతుందని, తర్వాత ఈ కార్యక్రమమును జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి, ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరములు తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్ / భోజనం చేసి రావాలని తెలిపారు. టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని, అనారోగ్యంతో ఉన్నా, అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఏ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ, డిపిహెచ్ఎన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు మానసిక ఆరోగ్యం అవసరం

## మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8 ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లామాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్‌బిఎస్‌కే వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి శతజయంతి వేడుకలు



**లోకేశ్వరం, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున బ్రహ్మేశ్వర అతి పురాతన శివాలయ సమీపంలో శ్రీ గురుదత్త శాంతి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీ గారి 100వ శతజయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, స్వామీజీకి నివాళులర్పించారు. బ్రహ్మేశ్వర్ లో జరిగిన శతజయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ శ్రీ శ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, ప్రాధాన్యతలను వివరించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ బాలయోగి స్వామి మాట్లాడుతూ.. తమ గురువు గురించి ఎంత చెప్పినా తక్కువేనని. బ్రహ్మేశ్వర శివాలయాన్ని ఇంత అందంగా తీర్చిదిద్దడానికి కారణమైన మా గురువు శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామి అని చుట్టుపక్క గ్రామాల ప్రజలకు చేసిన సేవలు భక్తులు మర్చిపోలేదని. స్వామి ఎక్కడికి వెళ్లలేదని ఇక్కడే ఉన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర వివిధ జిల్లాల నుంచి పీఠాధిపతులు మహారాజులు. స్వామి భక్తులు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు. తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

## గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డీఈఓ చందన్




**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాలలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డీఈఓ గోడం చందన్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పీఎంఆర్సీలో స్కూల్ కాంప్లెక్స్ ఎస్సీఆర్పీల సమావేశంలో మాట్లాడారు. గిరిజన విద్యార్థుల విద్యా వికాసానికి ఉపాధ్యాయులు కచ్చితంగా పాఠశాల సమయానికి హాజరై బోధన నిర్వహించాలని సూచించారు. కృత్యాధార బోధన పద్ధతిని అనుసరించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు డైరీని తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. పాఠశాలకు వచ్చిన స్కూల్ గ్రాంట్ నిధులను పూర్తిగా పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని, విద్యార్థులకు యూనిఫామ్‌లను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని, పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "అమ్మ ఆదర్శ పాఠశాల" కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, విద్యార్థుల్లో కనీస ఇంగ్లీష్ సామర్థ్యాలు పెంపొందించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లా కేంద్రానికి విచ్చేసిన గోడం చందన్‌ను శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో గిన్నెధరి, రొంపల్లి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణరావు, మాడావి గోపాల్, స్కూల్ కాంప్లెక్స్ ఎస్సీఆర్పీలు రాథోడ్ రవీందర్, ఉయిక శంకర్, కూడ్మేత అనంత్, వెడ్మ యశ్వంత్‌రావు, చౌహాన్ రవీందర్, రాథోడ్ నరేష్, చాహకటి శ్యాంరావు, షెడ్మాకి వెంకటేశం, నందరాం, మాడావి లచ్చు, రాజేశ్వర్, మాడావి పోచాని, కనక బుచ్చిరాం పాల్గొన్నారు.



## మున్సిపల్ వైస్ ఛైర్మన్‌ను సన్మానించిన వైద్యులు

**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపల్ చైర్పర్సన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి దంపతులను సోమవారం నిర్మల్ డాక్టర్ అసోసియేషన్, ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ మిత్రమండలి యువజన సంఘ సభ్యులు, యూత్ సంఘాల నేతలు వేరువేరుగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరసింహారెడ్డి రఘునందన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుంది



**ఖానాపూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
పాఠశాలల్లో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం లభిస్తుందని, ప్రస్తుత 11వ వార్డు కౌన్సిలర్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ అజయ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ మహాజన్ జితేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## శ్రీపాదరావుకు నివాళి

### సింగరేణలో శ్రీపాదరావు జయంతి వేడుకలు
### మందమర్రి జీఎం రాధాకృష్ణ

**బెల్లంపల్లి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు జయంతీ వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతిని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ నిర్వహించారు. శ్రీపాద రావు చిత్రపటానికి జీఎం రాధాకృష్ణ, యూనియన్ నాయకులు, అధికారులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా పనిచేశారన్నారు. డి. శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జీవిల్ ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, సీ.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, మెంబర్ రమణ పాల్గొన్నారు.



# 'ప్రజావాణి' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణిలో అందిన దరఖాస్తుల ను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె హరిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని పెంచికలపేట జీపీ సర్పంచ్ పోశన్న తమ గ్రామంలో నిర్మిస్తున్న పం చాయతీ భవన నిర్మాణ పనులు నాసిరకంగా చేస్తున్నారని, సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామాని కి చెందిన సోంబాయి తనకు ఇప్పలనవేగాం గ్రామంలో పట్టా భూమిని తన పేరిట చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూ రు మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన పక్కీరు తన తండ్రి మరణించినందున ఆయన పేరిట గల భూముల ను తన పేరిట విరాసత్ చే యాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం గ్రామానికి చెందిన రాజేష్, ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన కల్పనలు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేర్వేరుగా అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. సీపీఆర్‌ఓతో సీఎం వచ్చే రిజండర్లపై 48 గంటల్లో నివేదికలు అందజేయాలని అధికారులకు సూచించారు.

**శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిద్దాం...**
రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిం చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనసా గిద్దామని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంల ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా రాష్ట్రానికి ఎనలేని సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, ఏవో కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**జన్నారం, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
తపాలపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో లిప్రపంచ వన్యప్రాణుల దినోత్సవంను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మరియు పోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు మాట్లాడుతూ అడవిలో ఎన్నో జీవజాతులు నివసిస్తున్నాయి. జీవవైవిధ్యంలో మానవజీవనం కూడా అడవితో ముడిపడి ఉంది. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ దుంపల తిరుపతితో కలిసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది తొలిసారి పాఠశాలకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎఫ్ ఆర్ ఓ సుష్మారావుకి పాఠశాల తరపున చిరుసన్మానం చేయడంజరిగింది కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు నదీమ ,శంకర్ ఉపాధ్యాయ బృందం చంద్రిక, రాజేందర్, గోపాల్, శ్రీనివాస్ , రామారావు, శ్రీనివాస్, అటవీశాఖ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామాల్లో కామదహనం

**లోకేశ్వరం, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన లోకేశ్వరం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి గ్రామస్తులు కామ దహనం చేశారు. గ్రామాల్లో సైతం గ్రామస్తులు ఆధ్వర్యంలో కాముని దహన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగకు ఒక రోజు ముందు రాత్రి కాముని దహనం చేయడం అనవాయితీగా వస్తోంది. అని ఆనాటి పెద్దలు అన్నారు, కార్యక్రమంలో ఆయా గ్రామాల చిన్నలు పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.





## హోలీ పండుగలో యువత
# జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా వ్యాప్తంగాపోలీసు బందోబస్తు ఏర్పాటు
- హోలీ పండుగకు డీజేలకు అనుమతి లేదు
- ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్‌పోస్టుల ఏర్పాటు
- యువత చెరువులలో, వాగులలో, లోతట్టు ప్రాంతాలలో ఈతరానిదే వెళ్ళవద్దు
- జిల్లా అధికారులతో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్షా సమావేశం..

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
రేపటి హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హోలీ పండుగ దృష్ట జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ఎలాంటి బలవంతపు రంగులను చల్లే విధంగా, ఇతర మతాల వారిని గౌరవిస్తూ ఉండాలని, రంగులు చల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు. వాగులలో, నదులలో, లోతట్టు ప్రాంతాలలో ఈతకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఈతరానిదే వెళ్లకూడదని తెలిపారు. వీలైనంతవరకు సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సూచించారు. యువత మద్యం సేవించి వాహనాలను నడపవద్దని పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు యువతకు, పిల్లలకు గమనిస్తూ ఉండాలని, సరైన మార్గదర్శనం చేయాలని విజ్ఞప్తి చేశారు. హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా, స్వీయ భద్రత ను దృష్టిలో ఉంచుకొని పండుగను జరుపుకోవాలని జిల్లా పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు. ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై, బహిరంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు నీళ్లు చల్లకూడదని స్పష్టం చేశారు. రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజాశాంతికి ప్రజల భద్రతకు భంగం కలిగించేలా చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, కె ఫణిదర్, ప్రణయ్ కుమార్,ప్రేమ్ కుమార్, డి గురుస్వామి, ఎస్సైలు విష్ణువర్ధన్, రాజశేఖర్, పీర్ సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కె హరిత, ఎల్అండ్‌టీ యాజమాన్య ప్రతినిధి శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ బాలేష్ మాట్లాడుతూ ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ పోషణ కష్టంగా మారిందని, అనేక సార్లు నాడు యాజమాన్యాన్ని కలిసినా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించడంతో పాటు కనీస వేతనం రూ. 26,000/- గా నిర్ధారించాలని, ఒక నెల జీతాన్ని బోనస్‌గా ఇవ్వాలని, పెట్రోల్ అలవెన్స్ మంజూరు చేయాలని, పూర్తి స్థాయిలో తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు



పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమార్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

**ముథోల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పల్సి గ్రామానికి చెందిన పెద్దకాపు శివలింగు (56) అనే వృద్ధుడు తన చేనులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివలింగు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, ఆసుపత్రులకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వివరించారు దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం తన సొంత చేనులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బస్టాండ్ నిర్వహణపై
# ఎమ్మెల్యే పాల్వాయి అసంతృప్తి

**కాగజ్‌నగర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్లో కనీస సౌకర్యాలు లేవన్న ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఎమ్మె ల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్‌తో కలిసి బస్టాండ్, పరిసరాలను తని ఖీ చేశారు.ఈ సందర్భంగా దుర్గంధం వెదజల్లుతున్న పరిసరాలు, టాయిలెట్లు, పారిశుధ్యం లేని బస్టాం డ్ ఆవరణను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులను మందలించారు. వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. బస్టాండ్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేస్తే నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. స్వర్గీయ పాల్వాయి పురుషోత్తం రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మించిన ఈ బస్టాండ్లో



ఇప్పటివరకు కనీస మరమ్మత్తులు, అదనపు వసతులు కల్పించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంజనేయులతో మాట్లాడతామని తెలిపారు.



# అడవుల రక్షణకు పాటుపడాలి

## బెజ్జూరు సెక్షన్ అధికారి సాఫియాబేగం

**బెజ్జూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
అడవుల రక్షణకు ప్రతీఒక్కరు పాటుప డాలని బెజ్జూరు సెక్షన్ అధికారి సాఫి యాబేగం సూచించారు. సోమ వారం మండలంలోని పాపన్నపేట గ్రామంలో అడవుల సంరక్షణపై అవగాహన కల్పిం చారు. పర్యావరణ సమ తుల్యతను కాపాటంలో అడవులు కీలకపాత్ర పోషిస్తా యన్నారు. అడవుల నరికివేత, వన్యప్రాణు లకు హాని తలపెడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. చెట్లు భవిష్యత్‌తరాలకు ఉపయోగపడుత య ని ప్రతీఒక్కరు మొక్కలను నాటి సంర క్షించాలని సూచిం చారు. కార్యక్రమంలో బీట్ అధికారులు గోపాల్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పట్ట ణంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పో టీలు సోమ వారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో అనిల్ మాట్లాడు తూ వన్యప్రాణులను రక్షిం చేందుకు అందరు తమవం తుగా కృషిచేయాలని తెలిపా రు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధికారులు హేమలత, రవికు మార్ పాల్గొన్నారు. సిర్పూర్(టి)లో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం పరస్కరించుకొని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కు మార్ సూచన మేరకు మండల కేంద్రం లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అటవీ సంపద ను, వన్యప్రాణులను కాపాడడంలో తమ వంత పాత్ర పోషించి, భవిష్యత్ తరా లకు విలువైన ప్రకృతి సంపదను అంద జేస్తామని విద్యార్థులు తెలిపారు. కార్య క్రమంలో సెక్షన్ ఆఫీసర్ వందన, బీట్ ఆఫీసర్ హబీబా, వాచర్లు పాల్గొన్నారు.



# జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**పెంచికల్‌పేట, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రములోని పీఎం శ్రీ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను ప్రధానోపాధ్యాయులు సమర్పించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలకపల్లి సర్పంచ్ భక్తు రామచందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వప్న,ఘనపురం నాగేష్, చిలువేరి భాస్కర్, ఉప సర్పంచ్ టకిరే అనిల్ కుమార్, బండి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు విజయనిర్మలతో పాటు ఉపాధ్యాయులు యాదగిరి, గంగాభవాని, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, సమ్మయ్య, ధనరాజ్, సంతోష్, లక్ష్మి, భారతి, నాగరాణి, ఈశ్వర్ రావు, మౌనిక, ఆఫ్తాబ్, విజయ్, సుజాత, కానిస్టేబుల్ రమేష్, గ్రామస్తులు హాజరయ్యారు.



# ప్రజారోగ్య పరిరక్షణే 'హెల్త్ మిషన్ 100'

- ఆరోగ్య రంగంలో సరికొత్తత విప్లవం
- వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక సిద్ధం
- మార్చిత 2 నుంచి జూన్9 వరకు...
- మమహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "హెల్త్ మిషన్ - 100" ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "హెల్త్ మిషన్ - 100" ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశలోని వారు, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ మిషన్ మొత్తం నాలుగు దశల్లో అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో భాగంగా మార్చి 31 వరకు మాతా శిశు ఆరోగ్యం, పాఠశాల విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్, వృద్ధులకు ప్రత్యేక ఓపీ సేవలు అందిస్తారు. మార్చి 27 నుండి ప్రారంభమయ్యే రెండవ దశలో 30 ఏళ్లు పైబడిన వారికి బీపీ, షుగర్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తారు. మూడవ దశలో క్షయ, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నియంత్రణతో పాటు ఎండదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తారు. చివరిగా నాలుగవ దశలో పట్టణ ప్రాంతాల్లోని 145 యూపీహెచ్‌సీలను (ఖూంజం) 'పాలీ క్లినిక్‌లు'గా మార్చి స్పెషలిస్ట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా, ఈ 100 రోజుల్లో రాష్ట్రంలోని 42 లక్షల మంది పొదుపు సంఘాల మహిళలకు 30 రకాల పారామితులతో కూడిన డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తామని, కొత్తగా నిర్మించిన టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### యువత క్రీడాస్ఫూర్తితో

# ముందుకు సాగాలి

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో కోవ లక్ష్మి ఫౌండేషన్, డైలీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడలు యువతలో క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించే లక్ష్యంతో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, వాంకిడి సర్పంచ్ సతీష్, బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, గాదె ప్రవీణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జబరి పేంటు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అజయ్ కుమార్, జబరి రవీందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోఉండాలి

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా మంగ్రే ఆకాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు అహ్మద్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ గజానంద్ పర్యవేక్ష ణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.. పట్టణ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సూచించారు. మంచి పాలన అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ ఆకాష్,



వైస్ చైర్మన్ అహ్మద్లను పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, బాలకృష్ణ, నాగుబాబు, సలాం బిన్ హైమద్, దూడల లక్ష్మి, జెభా షేక్ తదితరులు పాల్గొన్నారు.

# జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా సత్యాగ్రహ దివస్

**వాంకిడి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సోమవారం అంబేద్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ రామ్ మందిర్ దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. 1930 మార్చి 2న మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో రామ్ మందిరంలో దళితులకు ప్రవేశాన్ని నిషేధించడాన్ని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేలాది అనుచరులతో కలిసి సత్యాగ్రహానికి పూనుకున్నారని నాయకులు గుర్తు చేశారు. ఈ ఉద్యమం ఫలితంగా రామ్ మందిర ప్రవేశానికి అనుమతి లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ రోజును సత్యాగ్రహ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు.



# బీజేపీలో వార్డు మెంబర్లు చేరిక

**కాగజ్‌నగర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కౌటాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు రోహినే అరవింద్, కుశాబ్ రావు, సేంద్రే కాళిదాస్, కర్మన్ కార్ భగవాన్, గణేష్ సత్తార్ భాజపాలో చేరారు. సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ముతే మధుకర్, చందన్ ఖడే తిరుపతి, బోయర్ బండు తదితరులు పాల్గొన్నారు.

### పదో తరగతి విద్యార్థులకు

# పరీక్ష సామగ్రి పంపిణీ

**ఉట్నూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్‌లోని ప్రభుత్వ జడ్పీఎస్ ఎస్ ఉర్దూ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉట్నూర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మస్రత్ బేగం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన చేసారు. పరీక్షల్లో ప్రతిభను చాటి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిఎస్‌ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ జాదవ్ అరుణ,ఉపాధ్యాయులు దినేష్ చౌహాన్, నస్రీన్ బేగం, కాంగ్రెస్ నాయకుడు అన్సర్ అలీ,సామాజిక కార్యకర్త అంజాద్ ఖాన్, ఇర్షాద్ అలీ, సాజిద్ ఖాన్, ఆదిల్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కంది కోత.. రైతుకు వాత..

### సిండికేట్‌గా మారి రైతులను ముంచుతున్న వైనం

**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా కంది రైతుల ఆశలు అడియాశలయ్యాయి. ఆకాశంలో ఉన్న ధరలు అమాంతం పాతాళానికి పడిపోవడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. గత నెలలో క్వింటాలుకు రూ.9 వేలు.. ఇప్పుడు రూ.7 వేలకు పతన మైంది. మార్కెట్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఊసే లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు ఆదును చూసి దెబ్బ కొడుతున్నారు. నాణ్యత సాకుతో ధరను భారీగా కోత విధిస్తూ సిండికేట్ గా మారి దందా సాగిస్తున్నారు. అప్పులు తీర్చి గట్టెక్కుదామనుకున్న రైతులకు ఇప్పుడు పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తేనే ఈ అన్యాయం ఆగు తుందని రైతులు వాపోతున్నారు.

**మద్దతు ధర లభించకపోవడంతో..**

చేతికొచ్చిన కందిపంటను అమ్ముకుందామని భావిస్తున్న రైతులకు మార్కెట్ లో మద్దతు ధర లభించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పంట చేతికి రాకముందు మంచిధర ఉండగా..తీరా మార్కెట్ లో అమ్ముదామనుకుంటే గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటకు సరైన ధర రాకపోవడంతో రైతులు ఈ ఏడాది కూడా అప్పుల నుంచి బయటపడేదేలా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల కిందట మార్కెట్ లో కందికి 8 నుంచి 9 వేల వరకు ధర ఉండగా..! ప్రస్తుతం మార్కెట్లో మాత్రం 700 నుంచి 7200 మధ్యలో కొనుగోలు చేస్తున్నారు. అధిక వర్షాలు మొంథా తుఫాన్ నేపథ్యంలో పంట కొంతమేర పంట దెబ్బతింది. దీంతో కంది దిగుబడి కూడా ఆశించిన మేర వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

**వ్యాపారుల సిండికేట్..**

జిల్లాలోని చాలా మండలాల్లో కంది కోనుగోలు కోసం ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలను మార్కెటింగ్ అధికారులు ఏర్పాటు చేయక పోవడంతో గత్యంతరం లేక రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముతు న్నారు. గిట్టుబాటు ధర కాకున్నా.. అవసరాల కోసం విక్రయించాల్సి వస్తోందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ లో ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులంతా సిండికేట్ గా మారి.ధర తగ్గించి కంది కోనుగోలు జరుపుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మంచి రకం కంది కూడా నాణ్యత లేదనే సాకుతో తక్కువ ధరనే చెల్లిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

# బెస్ట్ పెర్ఫార్మర్‌గా రకుల్



రకుల్ ప్రీత్ సింగ్.. సాధారణంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో ఒక అద్భుతమైన క్షణం జరిగే ఉంటుంది. అయితే ఇప్పుడు తన జీవితంలో ఆ మధురమైన క్షణం ఈరోజు వచ్చింది అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తన ఇంస్టాగ్రామ్ ద్వారా షేర్ చేసుకున్న ఫోటోలు అభిమానులను ఆనందానికి గురి చేస్తున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల ఈమె నటించిన 'దేదే ప్యార్ దే 2' సినిమాకి గాను బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే తాజాగా జీ సినీ అవార్డ్స్ 2026 వేడుకల్లో భాగంగా రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న క్షణాలకు సంబంధించిన ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది.ఇందులో బ్లూ గ్లిటర్‌తో డిజైన్ చేసిన ఒక అందమైన డ్రెస్ ధరించి తన అందాలతో వేడుకకే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఈ ముద్దుగుమ్మ. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన ఈ డ్రెస్ ఈమె అందాలను రెట్టింపు చేసింది. అసలే వైట్ స్కిన్ టోన్ దీనికి తగ్గట్టు బ్లూ డ్రెస్ ఇక ఈమె అందాలను ఏ విధంగా మార్చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొత్తానికైతే బ్లూ డ్రెస్ లో జీ సినీ అవార్డ్స్ వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రకుల్ ప్రీత్ సింగ్. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఇకపోతే రకుల్ ప్రీత్ సింగ్ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంటూనే మరొకవైపు ఇలా క్యాప్షన్ జోడించింది. "చాలా సంవత్సరాల తర్వాత మొదటిసారి జీ సినీ అవార్డును అందుకోవడం ..అందులోనూ దేదే ప్యార్ దే 2 చిత్రానికి బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ విభాగంలో అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా కొన్ని ప్రయాణాలు ఎప్పుడు మీతోనే ఉంటాయి. అది ప్రేమ, నవ్వు ఇలా ఎప్పటికీ గుర్తించుకునే జ్ఞాపకాలతో ఆ ప్రయాణం నిండి ఉంటుంది.నాకు మద్దతుగా నిలిచిన అజయ్ దేవగన్, యాక్టర్ మాధవన్, చిత్ర బృందానికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నన్ను నమ్మి ఆదరిస్తున్న అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను" అంటూ రకుల్ ప్రీత్ సింగ్ క్యాప్షన్ జోడించింది.రకుల్ ప్రీత్ సింగ్ విషయానికొస్తే.. ఒకప్పుడు సౌత్ సినిమాలలో నటించి భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ముఖ్యంగా రామ్ చరణ్ , అల్లు అర్జున్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాలతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది. కెరియర్ పీక్స్ లో ఉండగానే బాలీవుడ్ కి విచ్చేసిన ఈ ముద్దుగుమ్మ ఇక్కడే సినిమాలు చేస్తూ వచ్చింది. పైగా ప్రముఖ బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో ఏడడుగులు వేసి.. ఇప్పుడు అక్కడే సినిమాలు చేస్తూ.. తన భర్తతో కలిసి సినిమాలు నిర్మిస్తూ బిజీగా మారిపోయింది. ఇప్పుడు అవార్డు లభించడంతో తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది.



# ట్రెండింగ్‌లో కియారా

బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీకి టాలీవుడ్‌లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అసలు ఈ బ్యూటీ ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు సోషల్ మీడియా షేక్ అయిపోతుంది. ప్రస్తుతం అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ. ఇక ఈ బ్యూటీ మహేష్ బాబు నటించిన భరత్ అనే నేను సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా సూపర్ డూపర్ హిట్టయింది. ఈ సినిమా దెబ్బతో కియారా పేరు టాలీవుడ్ మొత్తం మార్మోగిపోయింది.ఆ తర్వాత రామ్ చరణ్‌తో కలిసి వినయ విధేయ రామ సినిమాలో నటించింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కమర్షియల్‌గా అట్టర్ ఫ్లాప్ అయింది. అయితే కియారా అద్వానీకి మాత్రం మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ తర్వాత హిందీలో ఫుల్ బిజీ బిజీగా మారిపోయింది. వినయ విధేయ రామ సినిమా దాదాపు ఆరేళ్లు తెలుగులో ఒక్క సినిమా కూడా చేయలేదు.కట్ చేస్తే, మళ్లీ అదే రామ్ చరణ్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేసింది. ఈ సినిమా మాత్రం కియారా కెరీర్‌లోనే ఘోరమైన ఫ్లాప్‌గా నిలిచింది. ఎంతలా అంటే.. దాదాపు రూ.450 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఫైనల్ రన్‌లో కేవలం రూ.100 కోట్ల షేర్ మాత్రమే రాబట్టి.. అక్షరాల రూ.350 కోట్ల నష్టాలు మిగిల్చింది. ఇక ఈ బ్యూటీ బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత కూడా ఆమె వరుసగా సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది.ఇక ప్రస్తుతం ఈ బ్యూటీ టాక్సిక్ సినిమాలో నటిస్తుంది. యష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో కియారా హీరోయిన్‌గా నటిస్తుంది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 19న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్ గట్రా ఆడియెన్స్‌లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. తాజాగా ఈ సినిమా నుంచి రిలీజైన నదియా పాత్రలో నటిస్తుంది.ఈ బ్యూటీ టీమిండియా మాజీ కెప్టెన్ ధోని బయోపిక్ 'M.S ధోని : ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాలో సాక్షి పాత్రతో యావత్ దేశాన్ని ఇంప్రెస్ చేసింది. ఈ స్పోర్ట్స్ డ్రామాలో కియారా, సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో రొమాన్స్ చేసింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యి, ప్రపంచవ్యాప్తంగా రూ.215.50 కోట్లు వసూలు చేసింది. ధోని భార్య రోల్‌తో ఆకట్టుకున్న కియారా, ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. షాహిద్ కపూర్, కియారా జంటగా నటించిన 'అర్జున్ రెడ్డి' రీమేక్ 'కబీర్ సింగ్' సినిమా సూపర్ హిట్ అయింది. ఈ మూవీ రూ.377 కోట్లు వసూలు చేసింది.



# సూర్య కొత్త సినిమా టైటిలిదే..

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. నేడు ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'సూర్య 46'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. సూర్య చిన్న బాబును ఎత్తుకొని పాల డబ్బాతో ఉన్న ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా ఇది రానున్నట్లు వెల్లడించారు. ఈ జులైలో దీన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.'లక్కీ భాస్కర్' వంటి హిట్ సినిమా తర్వాత వెంకీ దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలను సూర్య వింటేజ్ లుక్ రెట్టింపు చేసింది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. రవీనాటాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## వైద్యుడితో ఘర్షణ వ్యక్తిపై కేసు

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ ఆస్పత్రిలో వైద్యులతో గొడవ పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. సోమ వారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో నిర్మల్ కు చెందిన మహ్మద్ ఆసిమ్ ఎమర్జెన్సీ వార్డు వద్ద డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించాడు. వాగ్వాదానికి దిగడంతో డాక్టర్ కిరణ్ నాయక్ ఫిర్యాదు మేరకు మహ్మద్ ఆసిమ్పై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## దాడికి పాల్పడిన ఇద్దరిపై కేసు

**నెన్నెల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గంగారంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌పై దాడి చేసిన ఇద్దరిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన నరేందర్, సంకె శ్రీకాంత్ ఆదివారం రాత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మూసివేస్తున్న సమయంలో వచ్చి ఆమ్లెట్ కావాలని అడిగారు. తాను ఊరికి వెళ్లాల్సి ఉందని యజమాని గోమాస గోవర్ధన్ చెప్పడంతో బూతులు తిడుతూ టేబుల్ విరగ్గొట్టారు. హోటల్ ఎలా నడుపుతావో చూస్తామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## సెల్‌ఫోన్‌ల చోరీలో
## ఏడుగురిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మొబైల్ ఫోన్ల చోరీకి సంబంధించి రెండు కేసుల్లో ఐదుగురు నిందితులతో పాటు వాటిని కొనుగోలు చేసిన ఇద్దరు మైనర్లపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖుడియార్ మొహల్లాకు చెందిన సయ్యద్ కైఫ్‌ఫోన్ గతనెల 28న క్రిస్టల్ గార్డెన్లో చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదుతో నిందితులను ఠాకూర్ హోటల్ వద్ద సోమవారం పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో పట్టణానికి చెందిన సయ్యద్ నవీద్, మిర్జా బేగ్, షేక్ బిలాల్, షేక్ అర్షద్, ఐన్సోడే కిషన్ కన్నయ్య ఉన్నట్లు వివరించారు. వీరు ఓ మైనర్ బాలుడికి విక్రయించగా, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఐదుగురు నిందితులు ఈనెల 1న సిర్స న్నకు చెందిన మహ్మద్ ఖాన్ ఫోన్‌ను ఠాకూర్ హోటల్ వద్ద దొంగిలించారు. ఓ మైనర్ బాలుడికి విక్రయించగా మొత్తం ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

## ఒకరిపై వరకట్న వేధింపుల కేసు

**ముథోల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
ముథోల్ నియోజకవర్గంలోని బోరిగాంలో సోమవారం ఒకరిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బోరిగాం గ్రామానికి చెందిన పొలాసా రజితకు 2024లో నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన ఆరుట్ల శివకుమార్‌తో వివాహమైంది. అదనంగా వరకట్నం తీసుకురావాలని శివకుమార్ కొంతకాలంగా రజితను వేధింపులకు గురిచేస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**తాంసి, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వడ్డాడి గ్రామానికి చెందిన పోశెట్టి తన కూతురు అక్షితను పరీక్ష రా యించేందుకు బైక్‌పై తీసుకెళ్తుండగా తలమడుగు మండలంలోని కుచులాపూర్‌కు చెందిన వినయ్ కుమార్ వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఘటనలో పోశెట్టి, వినయ్ కుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులకు 108 ఈఎంటీ వంశీ, గజానన్, పైలట్ రాకేష్ ప్రథమ చికిత్స అందించి ఆస్పత్రికి తరలించారు.

## బైక్ అదుపుతప్పి బాలుడికి గాయాలు

**నెన్నెల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
బైక్ అదుపుతప్పిన ఘటనలో బాలుడి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని చిత్తాపూర్‌లో చోటు చేసుకుంది. గొల్లపల్లి గ్రామానికి చెం దిన దేవరకొండ సారయ్య తన భార్య వర్షిత, మూడేళ్ల కుమారుడు గగన్‌తో కోటపల్లి నుంచి స్వగ్రామానికి వస్తుండగా చిత్తాపూర్ మైసమ్మ ఆలయం సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడిపోయారు. గగన్ తలకు గాయాలు కావడంతో 108 ఈఎంటీ కిష్టయ్య, పైలట్ సాధిక్ ప్రథమ చికిత్స అందించి బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఉక్కు పరిశ్రమ కేంద్రంగా తెలంగాణ



**నిజామాబాద్ జిల్లా కోనసముద్రం గ్రామంలో ఉక్కు గడ్డలు**
**బాసర ఆర్జీయూకేటీలో ఉక్కు పరిశ్రమ అధ్యాయం' అంశంపై గెస్ట్ లెక్చర్**
**పురాతన సాంకేతికతను ఆధునిక ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.**

**ముథోల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
బాసర ఆర్జీయూకేటీలో సోమవారం 'తెలంగాణలో ఇనుము(ఉక్కు) పరిశ్రమ.. లోహశాస్త్రంలో విస్మరించబడిన అధ్యాయం' అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. డా.జైకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాచీన, మధ్యయుగాల్లో తెలంగాణ ప్రాంతం ఇనుము, ఉక్కు తయారీకి ప్రపంచ కేంద్రంగా నిలిచిందని వెల్లడించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించిన ఈ పరిశ్రమ ప్రపంచ ప్రసిద్ధ 'డమాస్కస్' ఖడ్గాల తయారీకి మూలమని చెప్పారు. 2,800 గ్రామాల్లో చేసిన సర్వేలో 2,600 గ్రామాలు ఇనుము కరిగించే కేంద్రాలుగా ఉన్నట్టు గుర్తించారన్నారు. వీటిలో 600 గ్రామాల్లో మట్టి మూసలతో అత్యున్నత నాణ్యమైన ఉక్కును తయారు చేసేవారని ఆధారాలతో వివరించారు. నిజామాబాద్ జిల్లా కోనసముద్రం గ్రామం మధ్యయుగంలో 'వుట్జు'(ఉక్కు గడ్డలు) పేరుతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఇక్కడి ఉత్పత్తులు ఐరోపా, పశ్చిమ దేశాలకు ఎగుమతి అయ్యేవని తెలిపారు. తెలుగు పదాలు 'కొలిమి', 'కమ్మరి', 'చిత్యం' ఆనాటి లోహశాస్త్ర సమాజంతో గాఢ సంబంధాన్ని సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర్య పోరాటం తర్వాత బ్రిటిష్ కఠిన చట్టాలు, ఐరోపా పారిశ్రామిక విప్లవ ప్రభావంతో స్వదేశీ సాంకేతికత కనుమరుగైందని తెలిపారు. మెటలర్జీ విభాగాధిపతి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ పురాతన సాంకేతికతను ఆధునిక ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ఓఎస్డీ, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఇ.మురళీ దర్శన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు డాక్టర్ అజయ్, డాక్టర్ ఆర్. అజయ్, డాక్టర్ భాస్కర్, జి.సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ



**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
మార్చి 8న తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కొమురం భీం జిల్లాలో నిర్వహించి అంతర్జాతీయ శ్రామిక మహాసభను జయప్రదం చేయాలని, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య నాయకుల పిలుపు నిచ్చారు. సోమవారం నిర్మల్ లో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ మహాసభకు పెద్ద ఎత్తున ఆదివాసులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తుడసం గోవర్ధన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సురపు సాయన్న, జిల్లా నాయకులు మంద మల్లేష్, లింగన్న, పోతురాజు శ్రీనివాస్, భీమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



**ఆసిఫాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం ఆధ్వర్యంలో రాష్ట్ర బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు డాక్టర్ నరేందర్, డాక్టర్ పూజ, సిబ్బంది విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పృహ తప్పి కూలిపోయిన వ్యక్తిని చూసిన వెంటనే 108కి సమాచారం ఇవ్వాలని, స్పందన ఉందో లేదో పలకరించి చూడాలని సూచించారు. స్పందన లేకపోతే నాడి పరిశీలించి, శ్వాసకు ఆటంకం ఉంటే తలని స్వల్పంగా వెనక్కి వంచి గాలి మార్గం సులభం చేయాలని వివరించారు. ఇవన్నీ చేసినప్పటికీ స్పందన రాకపోతే వెంటనే సీపీఆర్ విధానాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతాశిశు సంరక్షణ కోఆర్డినేటర్ వాసుదేవ్, లెప్రసీ కోఆర్డినేటర్ శ్యామ్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
వేర్వేరు కేసుల్లో గంజాయి తరలిస్తున్న ముగ్గురిని సోమవారం అరెస్టు చేసి నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ సమీపంలో గల జాతీయ రహదారిపై అనుమానాస్పదంగా తిరుగుతున్న బంగారు గూడకు చెందిన అబ్దుల్ అన్సర్, ఆనందావ్ను తనిఖీ చేయగా 5 గ్రాముల గంజాయి లభించడంతో అరెస్టు చేశారు. ద్విచక్ర వాహనంపై అనుమానస్పదంగా తిరుగుతున్న డాల్డా కంపెనీకి చెందిన సయ్యద్ అల్లాబకాస్ వద్ద 10 గ్రాముల గంజాయి లభించింది. సెల్ ఫోన్‌తో పాటు బైక్ స్వాధీనం చేసుకుని నిం దితుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



### పత్తి కొనుగోళ్ల గడువు
## పెంచాలని మంత్రికి వినతి

**చెన్నూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఏటా పత్తి ఆలస్యంగా సాగవుతోందని, దిగుబడి చేతికొచ్చిన తర్వాత సీసీఐ కొనుగోళ్లు నిలిపి వేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, కొనుగోళ్ల గడువును మరో పక్షం రోజులు పెంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. పలు రకాల తెగుళ్ల కారణంగా ఈ ఏడాది పత్తి దిగుబడి సైతం తగ్గిందని, ఉన్న పత్తిని అమ్ముకునే సమయంలో నిలిపివేతతో రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సీసీఐ ద్వారా పత్తి కొను గోళ్లు చేపట్టేలా చూడాలని కోరారు. మంత్రి సానుకులంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పార్టీ కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య పాల్గొన్నారు.

## ఏరియాలో 126శాతం బొగ్గు ఉత్పత్తి

**రెబ్బెన, మార్చి 2 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియా ఫిబ్రవరిలో 126 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గోలేటి టౌన్ షిప్‌లోని కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఫిబ్రవరిలో ఏరియాకు 3లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా 3.77 లక్షల టన్నులతో 126 శాతం ఉత్పత్తిని సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నెలరోజుల వ్యవధిని సద్వినియోగం చేసుకుని, గడువులోగా వందశాతం వార్షిక ఉత్పత్తి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కొన్ని నెలలుగా ఏరియాలో ఉత్పత్తి వేగం పుంజుకుందన్నారు. అధిక వర్షాలతో కోల్పోయిన ఉత్పత్తిని సాధించేందుకు తగిన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఉత్పాదకతలో బెల్లంపల్లి ఏరియా 99 శాతంతో కొనసాగుతోందని, వందశాతం సాధించేందుకు ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.



# హోలీ ఆయారే

రంగుల పండుగకు విస్తృత ఏర్పాట్లు
పట్టణంలో కొనుగోళ్ల సందడి..
చిన్నారుల కోసం ప్రత్యేక వస్తువులు...



**సంబరాల కేళీ.. ఆనందాల హోలీ.. స్నేహితులు.. బంధువులు.. ఆత్మీయులు.. అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అమ్యారు.. కాముని పూర్ణిమ.. మంగళవారం జిల్లా అంతా రంగులమయం కానుంది.. పండుగ కోసం అవసరమయ్యే వివిధ రకాల రంగులు చల్లుకుంటారు.. కుడుకల పేర్లు.. చక్కరబెండ్లు ఒకరినొకరు పంచుకుంటున్నారు. వీటి విక్రయాలు నాలుగు రోగులుగా జోరుగా కొనసాగుతున్నాయి.. పట్టణంలో ప్రధాన కూడళ్లలో కొనుగోళ్ల సందడి నెలకొంది.**



## పండుగకు ప్రత్యేకం

రంగోలీ పండుగకు కుడుకలు, చక్కెరబెండ్ల పేర్లు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి.. ముఖ్యంగా చిన్నారులను ఎక్కువగా ఆకట్టుకుంటాయి.. నోరు తీపి చేసుకుంటూ ఈ పండగను ఘనంగా జరుపుకుంటారు.. కుడుకల పేర్ల కిలో ధర రూ.100, చెక్కరబెండ్ల ధర రూ.80వరకు పలుకుతున్నాయి.. సుమారుగా రూ.1.5లక్షల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా.. సుమారుగా రూ.3లక్షల వరకు రంగుల విక్రయాలు జరుగుతున్నట్లు అంచానా.

హెూలీ సందర్భంగా కుడుకల దండలు చిన్నారుల మెడల్లో వేయడం మన సంప్రదాయం. ఎండు కొబ్బరి కర్జూరాలు ఆరోగ్యానికి మంచిదని, ముఖ్యంగా చిన్న పిల్లకు ఎంతో మేలు చేస్తాయని భావించి వీటిని వారికి బహూమానంగా ఇస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కుడుకల దండలు ధర రూ.80పలుకుతోంది..





## చిన్నారుల కోసం ప్రత్యేక వస్తువులు...

చిన్నారులు పండుగ పూట రంగులాటల్లో మునిగి చిన్నారులు సరదాగా గడుపుతారు. అందుకే వారి అభిరుచికి తగ్గట్లుగా పలు బొమ్మ స్ప్రేయర్లు మార్కెట్‌లోకి వచ్చేశాయి.. రంగులను చల్లుకునేందుకు రకరకాల బొమ్మలతో తయారు చేసిన స్ప్రేయర్లు పిల్లలను అమితంగా ఆకట్టుకుంటు న్నాయి.. పిస్తోల్, పిల్లనగ్రోవి, ఐస్‌క్రీమ్, కార్ల ఆకారాల్లో పిచికారి బొమ్మలు అందుబాటులో ఉన్నాయి.. ఈ రంగుల స్ప్రేయర్ల ధరలు రూ.10నుంచి రూ.200వరకు ఉన్నాయి.. వివిధ రకాల రంగులను మార్కెట్లో విక్రయిస్తున్నారు.. ముఖ్యంగా పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు. పౌడర్ రంగులు అందుబాటులో ఉన్నాయి.. ఈసారి ప్రభుత్వం కరోనా వైరస్‌ను దృష్టిలో ఉంచుకొని కఠిన నిబంధనలు విధించింది. వేడుకల్లో పాల్గొనడానికి ఎక్కువగా అనుమతులు ఇవ్వలేదు. సంబరాలు జరుపుకునే వారు కరోనా నిబంధనలు పాటించాలని అన్నారు. ఎక్కువశాతం సంబరాలు జరుపుకోడానికి అనుమతులు ఇవ్వలేదు. కాగా పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వం ఈ సందర్భంగా తెలిపింది.





## సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలి..

హెూలీ పండగును సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలని, రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్యులు సూచిస్తున్నారు.. పూర్వం సహృదయులో గులాల్, పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడే వారన్నారు.. కానీ నేడు పండుగ స్వరూపం మార్చి కృత్రిమ రంగులతో, రసాయానిక రంగులు, గ్రీస్, మోటార్ వాహనాల వ్యర్థపదార్థాలైన ఆయిల్స్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయని. వీటిని అరికట్టి ప్రకృతి సిద్ధమైన రంగులు వాడి తగు జాగ్రత్తలు తీసకుంటే పండుగను ఆనందంగా జరుపుకోవచ్చని అన్నారు. శరీరానికి, ఆరోగ్యానికి ఉపయోగపడే పలు సూచనలు చెప్పారు.

### ఇవీ జాగ్రత్తలు..

వేడుకలు జరుపుకునే ముందు శీరరమంతా ముందుగా నూనె లేదా పెట్రోలియం జెల్లి రాసుకోవాలి. గులాల్, పౌడర్ రంగులను మాత్రమే ఉపయోగించాలి. రంగులను పూసుకునేటప్పుడు కళ్ళు, నోరుమూసి ఉంచాలి. కృత్రిమ, రసాయానిక రంగులు వాడకుడదు. బలవంతంగా ఇతరుల ముఖం, శరీరంపై పూయరాదు. తెల్లని వస్త్రాలు ధరించడం శ్రేయస్కరం. మన సంతోషాన్ని గురించి ఇతరులల సంతోషాన్ని రంగుల ద్వారా భంగపరచరాదు.. చెడు అలవాట్లు తృజించి పండగ జరుపుకోవాలి.





# ప్రకృతి కనువిందులివి...

మొన్నటి వరకు పచ్చగా ఉన్న అటవీ ప్రాంతం ఒక్కసారిగా మోడుబారి పోయింది.. ఆకులన్నీ రాలి అన్ని పొగొట్టుకున్న దానిలా బిక్కు బిక్కుమంటూ కనిపించాయి.. ఒక్కో చెట్టు ఒక్కో రకంగా మార్పులకు లోనవుతూ వసంత రుతువును ఆహ్వానిస్తున్నట్లుగా ఉంది. అడవిలో వెళుతుంటే ఆకులన్నీ రాలిపోయి కొన్ని చెట్లు మోడుగా దర్శనమిస్తుంటే.. పూవులు, గింజలు, పూత, కాతతో మరికొన్ని చెట్లు కనువిందు చేస్తున్నాయి.. అక్కడక్కడ నిండుగా పూసిన మోదుగ పూలతో కొన్ని చెట్లు ప్రత్యేక ఆకర్షణతో నిలిచి ఉన్నాయి.. వేసవిలో విరగకాసే మామిడి చెట్లు ఆకుపచ్చటి ఆకులతో నిండుగా, పూత, పిందెలతో అల్లారుతున్నాయి.. మరికొన్ని రంగులు మారి రాలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా ఉన్నాయి. అడవిలో గ్రామీణులకు ఉపాధినిచ్చే మొర్రి చెట్లు నిండుగా కాతతో దర్శనమిస్తున్నాయి.. మరో పక్క ఈత పళ్లు గుత్తులకు గుత్తులుగా కాశాయి.. ఈ అందాలను చూసేందుకు మనకూ మన పల్లెలకు బయలెళ్లాలని పిస్తోంది కదా..!

ఊళ్లో ఉండాలంటే.. గ్రామ పెద్దలకు కుడుక ఇవ్వాల్సిందే. కొబ్బరి ముక్కకు ఊళ్లో ఉండడానికి సంబంధం ఏంటి అంటారా? ఈ ఊళ్లల్లో ప్రతి హోలీకి ఇంటి నుంచి ఒక కుడుక ఇవ్వాలి. లేదంటే వాళ్లను ఆ ఊరు వెలివేస్తుంది. ఊరి కట్టుబాట్లను లెక్క చేయకున్నా.. ఆ కుటుంబం ఇచ్చే కుడుక తీసుకోరు. అలాంటి వాళ్లు కూడా ఏడాదంతా ఏకాకిలా బతకాల్సిందే.



# కుడుకల పండుగ..

ఈ ఊళ్లలో హోలీ పండుగకు ముందు గ్రామ పెద్దలకు కుడుకలు ఇవ్వాలి. అలా ఇస్తేనే.. ఆ కుటుంబం గ్రామ జాబితాలో ఉంటుంది. లేదంటే వాళ్లకు ఊళ్లో వాళ్లతో ఎలాంటి సంబంధం ఉండదు. ఆ ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఊళ్లో వాళ్లు వెళ్లరు. అందుకే బతుకుదెరువు కోసం ఊరొదిలి వెళ్లిన వాళ్లు, ఉద్యోగాలు చేస్తూ వేరే ప్రాంతాల్లో ఉన్నవాళ్లు కూడా హోలీకి తప్పకుండా ఇంటికే వచ్చి కుడుక ఇస్తారు.



**దురాడీకొబ్రి**

ఈ కుడకను ఆదివాసుల భాషలో 'దురాడీ కొబ్రి' (హోలీ కుడుక) అని పిలుస్తారు. ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో ఈ పండుగ చేసుకుంటారు. ఈ రోజే గ్రామంలో కొత్త కుటుంబాలు ఎన్ని చేరాయి.. ఎన్ని కుటుంబాలు ఊరొదిలి వెళ్లాయి.. బహిష్కరించిన కుటుంబాలు ఎన్ని? అని లెక్కలు చూస్తారు. కొత్త కాపురాలు పెట్టిన కుటుంబాలు కూడా ఈ రోజే జాబితాలో చేరాలి. ఈ ఆచారం చాలా సంవత్సరాల నుంచి వస్తోంది.

**వెలివేస్తే ఒంటరి జీవితమే**

ఆదివాసులు కట్టుబాట్లకు ప్రాధాన్యమిస్తారు. కట్టుబాట్లు పాటించకపోతే గ్రామ పెద్దలు వెలి తీర్మానం చేస్తారు. వివాహేతర సంబంధాలు పెట్టుకున్నా, కులాంతర వివాహాలు చేసుకున్నా, గ్రామ సామూహిక కార్యక్రమాలకు ఐదుకంటే ఎక్కువసార్లు రాకపోయినా.. వాళ్ల కట్టుబాట్లకు విరుద్ధం. అలా చేస్తే ఊరి నుంచి వెలివేస్తారు. క్షమాభిక్ష ఇచ్చేదాకా ఒంటరి జీవితం గడపాల్సిందే. ఆ కుటుంబంలో ఎవరైనా చనిపోయినా పట్టించుకోరు. ఓదార్పు మాట అటుంచితే.. కనీసం ఆ కుటుంబం వైపు కన్నెత్తి కూడా చూడరు. వాళ్ల ఇళ్లలో పెళ్లిళ్లకు వెళ్లిన ఊరివాళ్లు కూడా కట్టుబాట్లను ఉల్లంఘించినట్టే. అయితే.. గ్రామ బహిష్కరణకు క్షమాభిక్ష కూడా ఉంటుంది. కానీ.. దాన్ని గ్రామ పెద్దలే నిర్ణయిస్తారు. ఇక కుడుక ఇచ్చిన కుటుంబాలకు ఊరంతా అండగా ఉంటుంది. వాళ్లింట్లో ఎంత పెద్ద కార్యం జరిగినా అంతా దగ్గరుండి పూర్తి చేస్తారు. పెద్దోడు.. పేదోడు అనే తేడా ఉండదు.

**కుడుకలకు డిమాండ్**

హోలీ దగ్గర పడుతుండడంతో ఏజెన్సీలో కుడుకలకు డిమాండ్ పెరిగింది. జైనూర్ మార్కెట్లో ప్రతి సంవత్సరం సుమారు 500 క్వింటాళ్ల కుడుకలు అమ్ముడుపోతున్నాయి. కిలో కుడుకలు 120 నుంచి 150 రూపాయల వరకు అమ్ముతున్నారు. హోలీ పండుగకు వారం రోజుల ముందు నుంచే కుడుకలు, చక్కెర పేర్లు కొంటుంటారు.

**కుడకలతో కామ దహనం**

ఆదివాసులు చేసే కామ దహనానికి ఒక ప్రత్యేకత ఉంది. కుటుంబాల వారీగా సేకరించిన కుడుకలను బొంగు కర్రలపై పేర్చి, ఊరి బయట వరకు ఊరేగిస్తారు. రాళ్లతో రాపిడిచేసి పుట్టించిన అగ్గితో వాటిని దహనం చేస్తారు. అగ్గిపెట్టె వాడితే అపరాధంగా భావిస్తారు. దహనం తర్వాత చిన్నారులకు చక్కెర పేర్ల ( పంచదార చిలుకలు) ను పంచి వేడుకలు చేస్తారు. కొంతమంది రాత్రిపూట జాజిరి ఆడుతూ.. ప్రతి ఇంటికి తిరుగుతారు. వాళ్లకు అందరూ ధాన్యం, డబ్బు ఇస్తారు. ఆ ధాన్యాన్ని ఉగాది రోజు వండి పశువులకు పెట్టి, వాళ్లు తింటారు. కామ దహనం చేసిన చోట రాత్రంతా జాగారం ఉంటారు. ఆ తర్వాత దొంగిలించి తెచ్చిన కోళ్లు, మేక పోతులను బలిస్తారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం. మరుసటిరోజు రంగులు చల్లుకుని హోలీ ఆడతారు. హోలీ పండుగ రోజు బావ బామ్మర్దులు ఒకరినొకరు ఆట పట్టించుకుంటారు. మోదుగ పూలతో చేసిన రంగులు చల్లుకుంటూ డాన్స్ చేస్తారు.











# జర జాగ్రత్తగా..
# రంగ్ బర్సే

**నోరూరించే స్వీట్స్, మ్యూజిక్ కోలాహలంతో చిందులు.. మరీముఖ్యంగా రంగుల్లో మునిగితేలే 'హోలీ' పండుగ వచ్చేసింది. దేశం మొత్తం కులమతాలకతీతంగా జరిగే ఈ వేడుక 'అంతా ఒక్కటే' అనే భావనని పెంపొందిస్తుంది. రంగులతో ఆడుకోవడం, రంగు నీళ్లలో తడిసి ముద్దయిపోవడం అందరికీ సరదాగానే ఉంటుంది. అదే టైంలో ఆడేముందు ఒక్కనిమిషం కేర్ తీసుకుంటే ఆనందంగానే కాదు.. ఆరోగ్యంగా కూడా రంగుల పండుగను ఆస్వాదించొచ్చు.**

హోలీ వేడుకల్లో కెమికల్ కలర్స్ స్కిన్‌కి ప్రమాదం. అలాగని ఆర్గానిక్ రంగులతో ఎక్కువసేపు ఉండటం కూడా మంచిదేం కాదు. ఈ పండుగ కోసం జుట్టు, చర్మం, బట్టలు.. ఇలా ప్రతీ విషయంలో జాగ్రత్తలు పాటించాలనుకుంటారు చాలామంది. కానీ, నలుగురిలోకి వెళ్లి హోలీ ఆడేటప్పుడు అవేం గుర్తుకురావు. అందుకే ఆడేముందే కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించి తీరాలి.

**ఆయిల్ పూత**

హోలీ పూట జుట్టుని కాపాడుకోవడం అవసరం. అందుకే ముందురోజు రాత్రి జుట్టుకి కొబ్బరి నూనె రాసుకోవాలి. ఉదయం మరోసారి జుట్టుకి మళ్లీ నూనె రాయడం బెటర్. ఆడవాళ్లు జుట్టును ముడేయటం లేదా పోనీ టెయిల్ వేసుకోవడం బెటర్. రంగులు ఒంటికి పడితే ఒకపట్టాన వదలవు. పైగా పొడిబారిన చర్మం మీద పడే రంగులు చర్మరోగాలకు దారితీస్తాయి. కాబట్టి, ఆడేముందు రెండుసార్లు దట్టంగా మాయిశ్చరైజింగ్ లోషన్ రాసుకోవాలి. ఆలివ్, కొబ్బరి నూనెల మిశ్రమం పట్టిస్తే.. పొరలాగా అడ్డుకుంటాయి. చర్మాన్ని కాపాడుతాయి. పెట్రోలియం జెల్లీని కాళ్లు, చేతులకు రాసుకోవాలి. పండుగపూట వేడి ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ లోషన్.. ఈ రోజు అస్సలు మిస్ కాకూడదు. సాధారణంగా కొంతమంది కొబ్బరినూనె రాస్తారు. దానికి బదులు బేబీ ఆయిల్ రాసుకోవడం ఉత్తమం. వాటర్ ప్రూఫ్ సన్‌స్క్రీన్ లోషన్ రాసుకున్నా పర్వాలేదు. ఎస్‌పీఎఫ్(నర్స్ ప్రిస్క్రైబర్స్ ఫార్ములరీ) 30కి పైన ఉండే సన్‌స్క్రీన్ లోషన్ ఉపయోగించాలి. వాటర్‌ప్రూఫ్ ఇంకా బెటర్. ఇది నీళ్లు వంటిమీద పడినా పోదు. పైగా దుమ్ము, ఎండల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**నో ఫేషియల్**

కనుబొమ్మలకు, రెప్పలకు బేబీ ఆయిల్ లైట్‌గా రాయాలి. పెదాలకు లిప్ బామ్ పూయాలి. గోళ్లకు రంగులు అంటితే.. పొడిబారి విరిగిపోతాయి. కాబట్టి ముదురు రంగులతో నెయిల్‌పాలిష్ వేసుకోవాలి. హోలీకి ముందు స్కిన్ ట్రీట్‌మెంట్స్ చేయించుకోవద్దు. ఫేషియల్, వాక్సింగ్.. లాంటి వాటికి దూరంగా ఉండాలి. ఒకవేళ చేయించుకుంటే హోలీకి దూరంగా ఉండటమే మంచిది. హోలీ ఆడేముందు వీలైనంత మంచినీరు తాగడం వల్ల చర్మం లోపలినుంచి తేమగా ఉంటుంది.

**మరక మంచిది కాదు**

హోలీరోజు ఖరీదైన బట్టలు వేసుకోరు. తెలుపు రంగు చీప్ బట్టలు వాడతారు. ఒక్కసారి వాడి పడేస్తారు. యూజ్ అండ్ త్రో కానప్పుడే జాగ్రత్త పడాలి. హోలీ ఆడేటప్పుడు పాతబట్టలు వేసుకోవాలి అనుకుంటారే కానీ... అవి రంగుల నుంచి ఏమేరకు అడ్డుగా నిలుస్తాయో పట్టించుకోము. ఒంటిని వీలైనంత కప్పి ఉంచే(ఫుల్ స్లీవ్ డ్రెస్సులు) బట్టల్ని వేసుకోవడం మంచిది. దీనివల్ల చర్మానికి డ్యామేజ్ జరగకుండా కాపాడుకోవచ్చు. అవి కూడా కాటన్‌వైతే మరీ మంచిది. ఎందుకంటే పాలిస్టర్ బట్టల మీద పడిన రంగులను అవి పీల్చుకోవు. సరికదా... వాటి మీద మరోసారి నీటిని కుమ్మరించగానే ఆ రంగులన్నీ మళ్లీ ఒంటి మీదకి జారతాయి. హోలీ తర్వాత బట్టల్ని వేరువేరుగా ఉతకాలి. తడిగా ఉంటే తడి ఆరకుండానే ఉతకాలి. ఆక్సిజన్ బేస్డ్ బ్లీచ్, నాన్‌క్లోరిన్ బ్లీచ్‌లో నానబెడితే ఎలాంటి మరకలైనా పోతాయి. ఉతకడం కోసం చల్లని నీటినే వాడాలి. చిన్నచిన్న మరకలైతే వైట్ వెనిగర్, డిటర్జెంట్‌తో మరకపడిన చోట రుద్దితే పోతాయి.

**క్విక్ బాత్**

హోలీ ఆడిన తరువాత చాలామంది అవే రంగులతో గంటల తరబడి కాలక్షేపం చేస్తుంటారు. కానీ వీలైనంత త్వరగా ఆ రంగులను వదిలించుకోవడమే మేలు. పైగా ఒంటినిండా రంగులతో ఎండలో కనుక తిరిగితే వాటిలోని రసాయనాలు చర్మానికి అంటుకుపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి... వీలైనంత త్వరగా స్నానం చేయడం ఉత్తమం. హోలీ ముగిశాక చేసే స్నానం విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. ఒంటి మీద పడిన రంగులను వెంటనే శుభ్రం చేసుకునేందుకు చాలామంది పెట్రోల్, కిరసనాయిల్ వంటివి వాడతారు. వీటితో చర్మం మరింత పొడిబారిపోతుంది. వీలైతే మామూలు సబ్బుతో కాకుండా పిల్లల సబ్బుతో రుద్దుకోవడం మంచిది. స్నానం తర్వాత కూడా మరోసారి ఒంటికి మాయిశ్చరైజింగ్ లోషన్ పట్టిస్తే మరీ మంచిది. మైకా, సీసం రేణువులు.. మాడుని దెబ్బతీస్తాయి. అందుకే షాంపు అప్లై చేయడానికి ముందు.. చాలాసేపు నీటితో జుట్టును కడగాలి. ఆపై సాఫ్ట్ షాంపులతో స్నానం చేయాలి.

**జాగ్రత్త అవసరం**

హోలీ రంగుల్లో కాపర్ సల్ఫేట్, మెర్క్యురీ, లెడ్, క్రోమియం.... కెమికల్స్ వాడతారు. ఇవి నోట్లోకి వెళ్లినా, కంట్లో పడినా కూడా హాని జరుగుతుందని వేరే చెప్పనవసరం లేదు. అందుకనే కళ్లజోడు పెట్టుకుని హోలీ ఆడితే మంచిది. అలా కుదరని పక్షంలో కంట్లో ఏమైనా రంగులు పడినప్పుడు, వెంటనే వీలైనంత నీళ్లతో కంటిని కడుక్కోవాలి. శుభ్రం చేసుకున్నాక కూడా కళ్లు మండుతున్నా, కళ్ల వెంబడి నీరు కారుతున్నా, మసకగా కనిపించినా... వెంటనే డాక్టర్‌ని కన్సల్ట్ కావాల్సిందే.



## పిల్లల కోసం

హోలీ ఆడుతున్నప్పుడు పిల్లల్ని పేరెంట్స్ ఓ కంట కనిపెట్టాలి. వాళ్లు తేలిక పాటి రంగులు వాడేలా చూసుకోవాలి, ఈ రంగులను ముఖం పైన కాకుండా ఒంటికి మాత్రమే అంటేలా ఆడుకోవాలని చెప్పాలి. రంగులలో కెమికల్స్ కలపడం వల్ల చర్మం పొడైపోవడం, కళ్లల్లో పడితే చూపు పోయే ప్రమాదం కూడా ఉంది. రంగులు పూసుకునే క్రమంలో దెబ్బలు తగిలే అవకాశం ఉంటుంది. కాబట్టి, జాగ్రత్త చెప్పాలి. ఆడపిల్లల విషయంలో ఇంకా అప్రమత్తంగా ఉండాలి.



## ఇస్మార్ట్ ఐడియా

హోలీ వేడుకల్లో మరో సమస్య ఫోన్‌లు కరాబు కావడం. అందుకే వేడుకల్లోకి దిగే ముందు.. స్మార్ట్‌ఫోన్‌ని జాగ్రత్తగా కాపాడుకోవటం మంచిది. అందుకోసం కొన్ని టిప్స్..

- జిప్‌లాక్ పౌచ్.. నీరు, రంగుల నుంచి ఫోన్‌ని కాపాడుకోవటం చాలా అవసరం. ఫోన్‌ను కవర్‌లో లాక్ చేసి ప్లాస్టిక్ కవర్‌లో భద్రపరచడం ఉత్తమం.



- ఖరీదైన ఇయర్ ఫోన్స్, పాడ్స్‌ను వాడకపోవటం ఉత్తమం. వాటి ప్లేస్‌లో యాభై, వందకు దొరికే హెడ్ సెట్స్‌ని ఉపయోగించాలి. పాడైనా పెద్ద సమస్య ఉండదు.
- వాటర్‌ప్రూఫ్ కేసులు, బ్యాగ్స్.. ఈ-కామర్స్ వెబ్ సైట్స్‌లో, మార్కెట్‌లో తక్కువ ధరకే దొరుకుతాయి. మెడలో తగిలించుకునేటట్లు ఉంటాయవి.
- రబ్బర్ బెలూన్‌లను కూడా ఉపయోగించి కేసులు తయారు చేయొచ్చు. అందుకు సంబంధించిన వీడియోలు యూట్యూబ్‌లో చాలా ఉంటాయి.
- ఓల్డ్ ఫోన్.. స్మార్ట్‌ఫోన్‌ను పక్కనపడేయటం బెటర్. కాంటాక్ట్స్ బ్యాకప్, ట్రాన్స్‌ఫర్ చేయటం.. ఉన్నంతలో డ్యామేజ్‌ని నిలువరించొచ్చు. హెడ్‌ఫోన్ జాక్, స్పీకర్ గ్రిల్, మైక్రో యూఎస్‌బీ పోర్ట్.. టేప్‌తో సీల్ చేయడం.. మరో మార్గం.
- హోలీ సెలబ్రేషన్లను సెల్ఫీలు, ఫొటోలు తీసుకుంటారు కొందరు. ఆ హ్యాపీనెస్‌లో ఫోన్‌కు రంగులు అంటడమో.. లేదంటే ఫోన్ నీళ్లలో పడే అవకాశం ఉంటుంది. కాబట్టి సెల్ఫీలు దిగే సమయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతే సెల్ఫీ స్టిక్స్ ఉపయోగించాలి.
- ఒకవేళ ఫోన్ తడిసిందంటే.. ఛార్జింగ్ పెట్టొద్దు. ఎండలో ఆరబెట్టడం, హెయిర్ డ్రైయర్స్‌ని వాడకూడదు. ఈ ప్రాసెస్‌లో ఫోన్ కాలిపోయే ప్రమాదం ఉంది. ఒక గిన్నెలో రైస్ తీసుకుని మధ్యలో ఫోన్ పెట్టాలి. వీలైతే పార్ట్‌లను విడదీసి అందులో ఉంచాలి. బియ్యం తేమను స్వీకరిస్తుంది.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో సోమవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాహుల్ గాంధీ తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు సూచించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, దేశ రాజకీయాలపై రెండు గంటల ప్రసంగం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మీడియాకు అనుభవాలు పంచుకున్నారు. జాతీయ నాయకులతో కలయిక, క్షేత్ర పర్యటనలు, అగ్రశ్రేణి సూచనలు మరువలేని అనుభూతి ఇచ్చాయని తెలిపారు. పార్టీ నిర్మాణం, చరిత్ర, కుల రాజకీయాలు, తెలంగాణ సమస్యలు, పథకాల అమలు, మహిళా సాధికారత, సెక్యులరిజం, కార్మిక హక్కులు, భూమి హక్కులు, ఆర్థిక వ్యవస్థపై విశ్లేషణాత్మక శిక్షణ లభించిందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వాహకులు సచిన్ రావు, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.





# డీసీసీ అధ్యక్షులకు మార్షల్ ఆర్ట్స్ క్లాస్

- కాంగ్రెస్ ఐడియాలజీని డీసీసీ అధ్యక్షులకు బోధించిన రాహుల్
- సంఘటన్ సృజన్ అభియాన్‌లో డీసీసీ అధ్యక్షులకు రాహుల్ గాంధీ దిశా నిర్దేశం
- ముగిసిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం
- పది రోజులపాటు వికారాబాద్ అనంతగిరి హిల్స్‌లో శిక్షణ తరగతులు
- చివరి రోజు డిసిసి అధ్యక్షుల కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ ఆత్మీయ సమ్మేళనం
- పది రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న బొజ్జు పటేల్
- జాతీయ స్థాయి నాయకులతో మరువలేని అనుభూతి
- నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో సోమవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాహుల్ గాంధీ తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు సూచించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, దేశ రాజకీయాలపై రెండు గంటల ప్రసంగం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మీడియాకు అనుభవాలు పంచుకున్నారు. జాతీయ నాయకులతో కలయిక, క్షేత్ర పర్యటనలు, అగ్రశ్రేణి సూచనలు మరువలేని అనుభూతి ఇచ్చాయని తెలిపారు. పార్టీ నిర్మాణం, చరిత్ర, కుల రాజకీయాలు, తెలంగాణ సమస్యలు, పథకాల అమలు, మహిళా సాధికారత, సెక్యులరిజం, కార్మిక హక్కులు, భూమి హక్కులు, ఆర్థిక వ్యవస్థపై విశ్లేషణాత్మక శిక్షణ లభించిందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వాహకులు సచిన్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, షర్మిల, ఇన్చార్జీలు మీనాక్షి నటరాజన్, మాణిక్యం ఠాకూర్, వక్తలు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోదండరాం, కంచె ఐలయ్య, బంగ్యా భూక్యా, కొప్పుల రాజు, ప్రవీణ్ చక్రవర్తి సెంథల్ తరగతులను బోధించారు.

**రాహుల్ గాంధీతో బొజ్జు పటేల్ కుటుంబ సభ్యుల భేటీ...**

నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే తన తల్లిదండ్రులు వెడ్మ గిరిజ బాయి,భీమ్ రావు, సతీమణి ద్రుపద, కుమారులు తనీష్, నితీష్ పటేల్, సోదరులు రోషన్, నందు రాహుల్‌ను కలిశారు.కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు. వెడ్మ భోజ్జు పటేల్ కుటుంబ పరిస్థితులను సంగతులు ఆరా తీసిన రాహుల్ గాంధీ పార్టీ కోసం శ్రమిస్తున్న బొజ్జు పటేల్‌ను అభినందించారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష

**చెన్నూర్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

జైపూర్ మండలం వేలాలో ప్రసిద్ధిగాంచిన మల్లికార్జున స్వామి సన్నిధిలో 2027లో జరిగే గోదావరి పుష్కరాల కు వచ్చే భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై జైపూర్ ఏస పీ వెంకటేశ్వర్ నేతృత్వంలో పలు శాఖల అధికారుల బృందం సోమవారం సమీక్షించారు. గోదావరి నది వద్ద పుష్కరఘాట్లు, రోడ్డు విస్తరణ, రోడ్డు మార్గం, పార్కింగ్, స్నానపు గదులు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గదులు, మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భక్తుల దర్శనం కోసం కల్పించాల్సిన అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తా మని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్య నారాయణ, సర్పంచ్ దేగ స్వప్న, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ రావు, ఈవో రమేశ్, ఎస్సై రాజశేఖర్, ట్రాన్స్ ఏఈ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ తహసీల్దార్‌గా పుష్పలత

**మంచిర్యాల, మార్చి 2 (ప్రభాత సమాచారం)**



హాజీపూర్ తహసీల్దార్‌గా పుష్పలత నియామకం కాగా సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. వేమనపల్లి తహసీల్దార్ పుష్పలత ఐడీఓసీలో సూపరింటెండెంట్-సీ సెక్షన్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తుండగా అదే డిప్యూటేషన్‌పై హాజీపూర్ తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలతకు నాయబ్ తహసీల్దార్ అతీశ్, గిర్దావర్లు ప్రభు, మంగ, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాసరావు దేశపాండే ఐడీఓసీ సూపరింటెండెం ట్-సీ సెక్షన్‌కు డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు.

## బీసీ అట్రాసిటీ బిల్లు తీసుకురావాలి

**బోథ్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులపై పెరుగు తున్న దాడులు, అవమానాల నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ అట్రాసిటీ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని బోథ్ మండల బీఆర్ఎస్ నేత లు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల జరిగిన కుమ్మెర మల్లన్న జాతర ఘటనను ఉదాహరణగా చూపి స్తూ, బీసీలకు చట్టపరమైన రక్షణ అవసరమని డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్కు సోమవానం విన తిపత్రం అందించారు. ఇటీవలి కాలంలో బీసీ వర్గా లకు చెందిన ప్రజలపై దాడులు, సామాజిక అవ మానాలు పెరుగుతున్నాయని నాయకులు పేర్కొ న్నారు. కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చోటు చేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశ మైందని తెలిపారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుంట వెంకట రమణ గౌడ్, మాజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, వీడీసీ చైర్మన్ అల్లకొండ పోతన్న, ఎలుక రాజు, సోలంకి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ మేళాలో సత్తా చాటిన విద్యార్థులు

**కాసిపేట, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు హైదరాబాద్‌లోని మినీ శిల్పా రామంలో సోహం అకాడమి శని వారం నిర్వహిం చిన 5వ వార్షిక రోబోటిక్స్ మేళాలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి అవార్డు గెలుపొందారని ప్రిన్సిపాల్ ఖలీల్ తెలిపారు. మేళాలో రాష్ట్ర వ్యాప్తం గా 20 పాఠశాలల ప్రాజెక్టులను ఎంపిక చేశారని, అందులో మోడల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతివిద్యార్థులు త్రిషుల్, చైత్ర, మనస్విని, అభివృద్ధిని, రిత్విక్, సహస్ర, 8వ తరగతి విద్యార్థులు వరుణి, శ్రీరామ్, నేహ సుజిత్ తయారు చేసిన పంటల సం రక్షణలో రోబో టిక్స్ వినియోగం ప్రాజెక్టుకు అవార్డు లభించిందని తెలిపారు. భౌతికశాస్త్రం అధ్యాపకురాలు స్వప్నరాణి మార్గదర్శకత్వంలో ప్రాజెక్టు రూపొందించారని పేర్కొన్నారు. అటల్యాబ్ ఇన్‌చార్జి రాకేష్, ఉపాధ్యాయులు గణేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాలు పొందినవారు

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులందరూ క్రమ శిక్షణతో తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాలు పొందిన 18 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియామకాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కారణాల వల్ల గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఏ స్థాయి ఉద్యోగమైనా బాధ్యతతో, క్రమశిక్షణతో నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 18 మందిలో 13 మందికి జూనియర్ అసిస్టెంట్, 4 మందికి ఆఫీస్ సబర్డినేట్, 1 వ్యక్తికి కామాటి పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా యోజనను అమలు చేయాలి



### రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తా
### రైతులు మధ్య దళారులను నమ్మి మోసపొద్దు
### కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

రైతులు తాము పండించిన పంట అమ్మకాల్లో మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా తమ పంటను తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలోనే విక్రయించుసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. సోమవారం జైనథ్‌లోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన రెడ్గ్రామ్ (కందులు) ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా మార్కెట్‌కు తొలి పంటను తీసుకొచ్చిన రైతును శాలువాతో సత్కరించి, తూకం కాంటాలకు పూజలు చేసి కొనుగోళ్లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ఏడాది వరదలు, అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నారని, రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి స్థాయి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు రక్షణ కల్పించేందుకు ఫసల్ భీమా యోజన అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి రైతుల నుంచి 10 లక్షల వినతిపత్రాలు సేకరించి సమర్పిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి రైతు ఫసల్ భీమా యోజన అమలుకు జరిగే ఉద్యమంలో పాల్గొని ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మమత జగదీష్ రెడ్డి, ఉప సర్పంచ్ పిడుగు స్వామి యాదవ్, బీజేపీ నాయకులు, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణ పొందిన మహిళలకు

# సర్టిఫికెట్లు ప్రధానం

**ఆదిలాబాద్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

జనశిక్షన్ సంస్థాన్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ , టైలరింగ్ , ఎంబ్రాయిడరీ తదితర అంశాలలో శిక్షణ పొందిన మహిళలకు సోమవారం ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.పట్టణంలోని శాంతినగర్ కమ్యూనిటీ హాల్ జన్ శిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. సంస్థ ద్వారా వివిధ రంగాలలో శిక్షణ పొందిన యువతులు మహిళలకు ఆమె సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. మహిళలు ప్రస్తుతం శిక్షణ తీసుకున్న టైలరింగ్ , ఎంబ్రాయిడరీ , బ్యూటీ పార్లర్ అంశాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు.వారు నేర్చుకున్న రంగాలలో రాణించి ఆర్థికంగా ఎదగాలన్నారు.మంచి శిక్షణ అందించిన సంస్థ ను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ దంపతులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## జైనథ్ శ్రీలక్ష్మీనారాయణ

# స్వామిని తాకిన సూర్యకిరణాలు

**జైనథ్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

ప్రసిద్ధిగాంచిన జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సోమవారం అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే లేలేత సూర్య కిరణాలు గర్భగుడిలోని స్వామివారి పాదాలను తాకే నయనానంద దృశ్యం సోమవారం కనిపించింది. సుమారు పది రోజులపాటు స్వామి వారి పాదాలను తాకే ఈ అరుదైన ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.



# గల్ఫ్‌లో క్షేమంగా జిల్లావాసులు

**నిర్మల్, మార్చి 2 (ప్రభాత సమాచారం)**

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. డ్రోన్లు, మిసైళ్లతో విరు చుకు పడుతోంది. దీంతో ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లినవారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన వారంతా క్షేమంగానే ఉన్నామని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కుటుంబీకులకు ఫోన్ చేసి క్షేమ సమాచారం ఇస్తున్నారు. ఖానాపూర్ మండలానికి చెందిన రాజేశ్, తిరుమలేశ్, శ్రీకాంత్, తద దితరులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాంపులో ఉన్నామని తెలిపారు.

పేర్కొన్నారు. **మా కుమారుడి ఆచూకీ తెలపాలి...**

మామడ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సూర్యవంశీ ప్రశాంత్ గల్ఫ్ దేశానికి వెళ్లి అక్కడ ఉపాధి పొందుతూ మిస్ అయ్యారని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన తండ్రి సూర్య ప్రకాష్‌తో పాటు డ్రైవర్ ఉద్యోగంలో చేరినట్లు వాటికి వెళ్లిన తర్వాత చెప్పిన కుమారుడు మూడు నెలల నుంచి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, ప్రవాసమిత్ర రాష్ట్ర అధ్యక్షులు స్వదేశీ పరికి పనులను కలిసి వినతి పత్రం అందించారు.

